నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు PAGES : 12





టేకుమట్ల మండలం రాఘవాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## గెలుపు పక్కా.. మెజార్టీయే లెక్క

- రైతులను సంపినోళ్లు కావాల్నా.. సాదుకున్న కేసీఆర్ కావాల్నా
- రేవంత్ రోత మాటలు నమ్మద్దు..
- కాంగ్రెస్‌ని నమ్మితే కష్టాల పాలైతం
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- టేకుమట్లలో ప్రజా ఆశీర్వాద యాత్ర

3

- ప్రతి ఇంటికీ వెళ్తూ ప్రభుత్వం చేసిన పనులపై ప్రజలకు అవగాహన
- గులాబీ పార్టీని ఆశీర్వదించాలని విన్నపం
- జనం మధ్యే ఉంటున్న అభ్యర్థులు
- ప్రజలతో మమేకమవుతూ చేసిన పనిని వివరిస్తూ ఓటు వేయాలని వేడుకోలు
- అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు
- కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద సంఖ్యలో చేరికలు

- లోపలి పేజీల్లో





తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు

# ఇంటింటికీ బీఆర్ఎస్ సైన్యం

## గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

శాసనసభ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అంశాలపై ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓట్లేయాలని కోరుతుండడంతో అపూర్వ స్పందన లభిస్తున్నది. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. వృద్ధులు, మహిళలు, యువత కారు గుర్తుకే ఓటేస్తామని చెప్తున్నారు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతుండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలంలో భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. తన గెలుపు పక్కా అయిందని మెజార్టీనే లక్ష్యమన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో అభ్యర్థి బడే నాగజ్యోతి, వాజేడు మండలంలో భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

- నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్



తాడ్వాయి మండలం వీరాపూర్‌లో బతుకమ్మలతో బడే నాగజ్యోతికి స్వాగతం పలుకుతున్న మహిళలు

## ప్రజలే నా బలం.. నా ఆస్తి

- ధన బలం జన బలానికి మధ్య పోటీ
- ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్సే..
- పదేళ్లలో తెలంగాణ రూపురేఖలు మారాయి
- ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు వేడుకోలు
- తాడ్వాయి మండలంలో ప్రచారానికి అపూర్వ స్పందన

3లో

## నర్సంపేట ప్రగతి పూదోట

- మధ్య పేజీలో

- నియోజకవర్గ అభివృద్ధిలో 'పెద్ది' మార్క్
- కేసీఆర్ సర్కారు చొరవతో నిధుల వరద
- బీఆర్ఎస్‌తోనే ఐదేళ్లలో మారిన రూపురేఖలు
- కన్నారావుపేట వద్ద తొలి హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్
- రేపు నర్సంపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రాక



## బీజేపీకి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ రాజీనామా

..2లో

- ములుగు టికెట్ కేటాయింపులో నమ్మించి గొంతు కోశారని అధిష్టానంపై ఆరోపణ
- 150 మంది అనుచరులతో కలిసి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన



విలేకరుల సమావేశంలో కంటనీరు పెట్టుకుంటున్న తాటి కృష్ణ